# 1st oct 2022:

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS appreciated Swachh Bharat team of Branch Library, Malkapuram, visakhapatnam on 1st October 2022. Ajey Kumar conducted the programme.



RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# ప్రకాష్ నగర్ గ్రంథాలయంలో స్వచ్ఛభారత్



**ములగాడ.న్యూస్ 99:**

"మనం - మన గ్రంథాలయం" కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మొదటి శనివారం గ్రంథాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉండడం మనకు తెలిసిందదే. ఈ సందర్భంగా శనివారం మల్కాపురం ప్రకాష్ నగర్ లోగల శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పుస్తకాలను, భవనాన్ని శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, గ్రంథాలయానికి వచ్చే పౌరులు, పాఠకులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ... మల్కాపురం గ్రంథాలయాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. స్థానిక జాతీయ సేవా పథకం వాలంటీర్లు, పాఠశాల విద్యార్థులు ఇందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇ తులసి, కె సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు. వీరిని ప్రముఖ రచయిత, న్యాయవాది జికెవి రాజు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి లు అభినందించారు.

విలేకరులు కావలెను
80084 52669



nnedaily@gmail.com RNI No. APTEL / 2018 / 75411

నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

NATIONAL NEWS EXPRESS TELUGU DAILY

సంపుటి : 4 సంచిక : 315 విశాఖపట్నం ఎడిటర్ : కొయిలాడ పరశురాం ఆదివారం 2 అక్టోబరు 2022 పేజీలు 8 వెల రూ.2


# గ్రంథాలయంలో స్వచ్ఛభారత్



**మల్కాపురం,ఎన్ఎన్ఇ న్యూస్:** మనం-మన గ్రంథాలయం కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మొదటి శనివారం గ్రంథాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉండడం మనకు తెలిసిందదే. ఈ సందర్భంగా శనివారం మల్కాపురంలోని ప్రకాష్ నగర్‌లో గల శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పుస్తకాలను, భవనాన్ని శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, గ్రంథాలయానికి వచ్చే పౌరులు, పాఠకులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ మల్కాపురం గ్రంథాలయాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. స్థానిక జాతీయ సేవా పథకం వాలంటీర్లు, పాఠశాల విద్యార్థులు ఇందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇ. తులసి, కె సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు. వీరిని ప్రముఖ రచయిత, న్యాయవాది జి.కె.వి. రాజు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి. ఎస్.భాగ్యలక్ష్మి అభినందించారు.

epaper.eenadu.net

### స్వచ్ఛతకు ప్రాధాన్యం

సింధియా, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రకాష్‌నగర్ గ్రంథాలయ అధికారి కె.అజయ్‌కుమార్ అన్నారు. శనివారం గ్రంథాలయంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ప్రతి నెలా మొదటి శనివారం శుభ్రత పనులు చేస్తున్నామని, పాఠకులు భాగస్వామ్యం కావాలన్నారు. కవి సత్తిరాజు, న్యాయవాది జీకేవీ.రాజు, ఎన్ఎస్ఎస్ పీవో భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



గ్రంథాలయంలో శుభ్రత పనులు చేస్తున్న సిబ్బంది

Date : 02/10/2022
EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM )
PageNo : 11

## గ్రంథాలయంలో స్వచ్ఛభారత్



గ్రంథాలయ ఆవరణలో పరిశుభ్రం చేస్తున్న దృశ్యం

మల్కాపురం: మనం– మన గ్రంథాలయం కార్యక్రమంలో భాగంగా మల్కాపురం శాఖ గ్రంథాలయంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయాధికారి అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పలువురు పాఠకులు గ్రంథాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత సత్తిరాజులు, న్యాయవాది విశ్వనాథ్‌రాజు, జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 02 October 2022
https://epaper.sakshi.com/c/

ABN ఆంధ్రజ్యోతి

తెలిపారు.

## గ్రంథాలయంలో స్వచ్ఛ భారత్



గ్రంథాలయాన్ని శుభ్రపరుస్తున్న దృశ్యం

**మల్కాపురం, అక్టోబరు 1:** మనం-మన గ్రంథాలయం కార్యక్రమంలో భాగంగా శనివారం మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో లైబ్రరీని, పుస్తకాలను పలువురు పాఠకులు, పెద్దలు శుభ్రం చేశారు. ప్రతీనెలా మొదటి శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో తులసి, సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు.వీరిని ప్రముఖ రచయిత, న్యాయవాది జీకేవీ రాజు, జాతీయ సేవా పథకం జిల్లా పథకం ప్రోగ్రామ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అభినందించారు.

Date: 02/10/2022, Edition: Visakhapatnam District, Page: 13
Source : https://epaper.andhrajyothy.com

## 2nd October 2022:

Gandhi and Lal Bahadur Sastry Jayanthees celebrated in Branch Library at Malkapuram Prakash Nagar, visakhapatnam on 2nd October 2022. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS participated in the programme as guest of honour. Sri Ajey Kumar, Librarian presided over the meeting. Local leaders, youth and Readers of Library participated in the meeting.




అహింసా అనే ఆయుధంతో ఆంగ్లేయులను
తరిమికొట్టిన సమరయోధుడు.. యావత్ ప్రపంచానికే
స్ఫూర్తి ప్రదాత, జాతిపిత మహాత్మ గాంధీ గారికి
నివాళులు అర్పిస్తూ గాంధీ జయంతి శుభాకాంక్షలతో
Happy
Gandhi Jayanti
2nd October
There is no god higher than truth.
ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి
జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి
విశాఖపట్నం


SUMMER
CAMP
విజ్ఞాన శిబిరము
కథలు... కథనాలు... సృజనాత్మక కృత్యాలు
చదవడం మాకిష్టం




# గాంధీజీ భావాలు ఎప్పటికీ అనుసరణీయమే:










దేశంలో ఆకలి, పేదరికం, అసమానతలు, అన్యాయం, బానిసత్వం, దోపిడీ ఉన్నంతవరకు- వాటిని పరిష్కరించడానికి గాంధీజీ భావాలు తప్పక అవసరమని ప్రముఖ గాందేయవాది, రచయిత కరకు సత్తిరాజు అన్నారు. ఆదివారం స్థానిక ప్రకాష్ నగర్ లోగల మల్కాపురం శాఖ గ్రంథాలయంలో గాంధీజీ, శాస్త్రిజీ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అందులో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ -- అహింసతో స్వాతంత్ర్యాన్ని సాధించిన గాంధీజీ, జై జవాన్- జై కిసాన్ నినాదంతో ప్రజలలో దేశభక్తిని నింపిన శాస్త్రిజీ చిరస్మరణీయులని, కారణజన్ములని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రముఖ న్యాయవాది రచయిత జికెవి రాజు మాట్లాడుతూ - అక్టోబర్ రెండో తేదీ భారతీయులకు పర్వదినమని అన్నారు. యువతరం వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మీయ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ - గాంధీజీ జాతీయ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చారని ప్రస్తుతించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయాధికారి అజయ్ కుమార్ మాట్లాడుతూ - మహనీయుల జీవిత చరిత్రలను అంతా చదవాలని, అందుకు గ్రంథాలయాలను విద్యార్థి దశ నుండి ఉపయోగించుకోవాలని అన్నారు. సమావేశంలో స్థానిక పెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొని గాంధీజీకి, శాస్త్రిజీకి ఘనంగా నివాళులర్పించారు.



# గాంధీజీ భావాలు ఎప్పటికీ అనుసరణీయమే




**మల్కాపురం,ఎన్ఎన్ఇ న్యూస్:** దేశంలో ఆకలి, పేదరికం, అసమానతలు, అన్యాయం, బానిసత్వం, దోపిడీ ఉన్నంతవరకు- వాటిని పరిష్కరించడానికి గాంధీజీ భావాలు తప్పక అవసరమని ప్రముఖ గాంధేయవాది, రచయిత శ్రీ కరకు సత్తిరాజు అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని మల్కాపురం శాఖ గ్రంథాలయంలో గాంధీజీ, శాస్త్రీజీ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అందులో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ - అహింసతో స్వాతంత్ర్యాన్ని సాధించిన గాంధీజీ, జై జవాన్- జై కిసాన్ నినాదంతో ప్రజలలో దేశభక్తిని నింపిన శాస్త్రీజీ చిరస్మరణీయులని, కారణజన్ములని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రముఖ న్యాయవాది రచయిత శ్రీ జికెవి రాజు మాట్లాడుతూ - అక్టోబర్ రెండో తేదీ భారతీయులకు పర్వదినమని అన్నారు. యువతరం వీరని స్ఫూర్తిగా తీసుకోవాలని ఉద్బోధించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మీయ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ- గాంధీజీ జాతీయ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చారని ప్రస్తుతించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయాధికారి శ్రీ అజయ్ కుమార్ మాట్లాడుతూ- మహనీయుల జీవిత చరిత్రలను అంతా చదవాలని, అందుకు గ్రంథాలయాలను విద్యార్థి దశ నుండి ఉపయోగించుకోవాలని అన్నారు. సమావేశంలో స్థానిక పెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొని గాంధీజీకి, శాస్త్రీజీకి ఘనంగా నివాళులర్పించారు.



# గాంధీజీ మార్గం స్ఫూర్తిదాయకం


ఆర్య పేటలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న సంఘ సభ్యులు

- మహాత్ముడికి నేతల ఘన నివాళి
- ఆదర్శమూర్తి అడుగు జాడల్లో నడవాలని పిలుపు

**సింధియా:** గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం కోసం మనమంతా కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందని వైఎస్సార్‌సీపీ విశాఖ పశ్చిమ నియోజక వర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ 62వ వార్డు ప్రకాష్‌నగర్‌లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, లాల్ బహదూర్‌శాస్త్రి విగ్రహాలకు నివాళులర్పించారు.

- జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీలో మహాత్మా గాంధీజీ విగ్రహానికి వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్, గుడివాడ అప్పన్నకాలనీ ఎస్సార్‌కాలనీ ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, సీవి లూథర్‌బాబు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీవి లూథర్‌బాబు


లాల్‌బహుదూర్‌శాస్త్రి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

మాట్లాడుతూ అహింసా మార్గాన్ని అనుసరించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారన్నారు.

**మహాత్ముడి బాటలో నడవాలి**

**మల్కాపురం:** మహాత్మా గాంధీ ఆశయాలు ఆదర్శనీయమని,ఆయన చూపిన బాటలో అంతా నడుచుకోవాలని వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 60వ వార్డు గుల్లలపాలెం మహాత్మాగాంధీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలోని గాంధీ విగ్రహానికి వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్‌తో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 61వ వార్డు ప్రకాష్‌నగర్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని తొలుత ఐక్యడ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు అనంతరం గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.
- మల్కాపురం శాఖ గ్రంథాలయంలో న్యాయవాది జీకేవీ రాజు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎ.స.భాగ్యలక్ష్మి, రచయిత్రి సత్తిరాజు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- మల్కాపురం నగరాల వీధి వద్ద ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగవల్లి నాగభూషణం, వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.


గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు


గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు


గుల్లలపాలెంలో జాతిపిత విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్


గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ లక్ష్మణరావు, సీవి లూథర్‌బాబు

**కంచరపాలెం:** జీవీఎంసీ 56వ వార్డు రామ్మూర్తిపంతులపేటలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. జోన్ అధ్యక్షుడు మల్లువలస రాధాకృష్ణ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ, విజినిగిరి గోపిపైడిరాజు, ఎ.లక్ష్మణరావు, అన్నవరప్ప మల్లీశ్వరరావు, ముత్యాలు పాల్గొన్నారు.


గోపాలపట్నం హైస్కూల్‌లో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బెహరా భాస్కరరావు

**గోపాలపట్నం:** గోపాలపట్నం పాఠశాలలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు అప్పలస్వామి నాయుడు, గుణోట్టి శ్రీనివాసరావు, ఆళ్ల పైడిరాజు, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

- ఎన్ఎస్‌టీఎల్ మానసి ఆడిటోరియంలో గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ శ్రీనివాసరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మను కోరుమల్ల, పీవీఎస్ గణేష్, , డాక్టర్ శ్రీనివాస కుమార్, బీవీఎస్ కృష్ణ కుమార్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.
- గోపాలపట్నం హైస్కూల్‌లో జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.
- గోపాలపట్నం కళాపీఠం సభ్యులు గాంధీజీవిగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.


గాంధీజీ, లాల్‌బహుదూర్ శాస్త్రి చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ శ్రీనివాసరావు


గోపాలపట్నం హైస్కూల్‌లో మొక్కలు నాటుతున్న జేడీ ఫౌండేషన్ సభ్యులు

సాక్షి Mon, 03 October 2022
https://epaper.sakshi.com/c/70377000


గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

సాక్షి Mon, 03 October 2022
https://epaper.sakshi.com

**9th oct 2022:**

Miss. E.PS. BHAGYA LAKSHMI, Y.ANASUYA DEVI & NSS Volunteers participated in the National webinar on Space age trends in Language learning conducted by department of English of st Ann's Degree college for women on 9th October 2022.



ST. ANN'S COLLEGE FOR WOMEN

MALKAPURAM, VISAKHAPATNAM - 530011
(Affiliated to Andhra University)

# Certificate of Participation

This is to certify that

**E.P.S.BHAGYA LAKSHMI**

has attended a **National Webinor** by **Dr.C.Raghavendra**
PresidentEnglish Language Teachers' Association of India (ELTAI)Visakhapatnam Chapter
on **Space-age trends in Language Learning** by
**St.Ann's College for Women**, Malkapuram, VIsakhapatnam
on **09th October 2022.**

Co-Ordinator
**HOD English**
Roja. Akkaraboyina

**Correspondent**
Sr.Gisela

Jr.College Principal

Principal

Made for free with Certify'em

ST. ANN'S COLLEGE FOR WOMEN

MALKAPURAM, VISAKHAPATNAM - 530011
(Affiliated to Andhra University)

# Certificate of Participation

This is to certify that

**Y. Anasuya Devi**

has attended a **National Webinor** by **Dr.C.Raghavendra**
PresidentEnglish Language Teachers' Association of India (ELTAI)Visakhapatnam Chapter
on **Space-age trends in Language Learning** by
**St.Ann's College for Women**, Malkapuram, VIsakhapatnam
on **09th October 2022.**

Co-Ordinator
**HOD English**
Roja. Akkaraboyina

**Correspondent**
Sr.Gisela

Jr.College Principal

Principal

Made for free with Certify'em

**9th oct 2022:**

Miss. E.PS. BHAGYA LAKSHMI, &Y. ANASUYA DEVI acted as the guests of honour in Valmiki Jayanthi celebrations conducted at public Library, Prakash Nagar, Malkapuram, visakhapatnam on 9th October 2022 . Sri Addanki Raghavacharyulu graced the occasion as chief guest.Sri Ajey Kumar , Librarian presided over the meeting. Local youth and children participated in the programme. Sri Raghavacharyulu sir was felicitated by all.








చదవడం మాకిష్టం
SUMMER
CAMP


చదవడం మాకిష్టం
SUMMER
CAMP






# పలుచోట్ల వాల్మీకి జయంతి వేడుకలు

ప్రజాశక్తి -యంత్రాంగం

**కలెక్టరేట్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం వాల్మీకి జయంతి వేడుకలు జరిగాయి. వాల్మీకి చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ పల్లా చినతల్లి, డిఆర్ఓ శ్రీనివాసమూర్తి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరక్టర్ రమణమూర్తి, బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీదేవి, సహాయ సంక్షేమ అధికారులు, వాల్మీకి బోయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి -ములగాడ :** స్థానిక ప్రకాష్‌నగర్‌లోని మల్కాపురం శాఖ గ్రంథాలయంలో ఆదివారం వాల్మీకి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు అద్దంకి రాఘవాచార్యులు మాట్లాడుతూ, రామాయణాన్ని రచించిన వాల్మీకి మహోన్నతుడన్నారు. 24 వేల శ్లోకాలతో కూడిన రామాయణాన్ని సంస్కృతంలో రచించారని తెలిపారు. రామాయణం లేని భారత సంస్కృతిని ఊహించలేమని పేర్కొన్నారు. సమావేశానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి, సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి, ప్రముఖ రచయిత కె.సత్తిరాజు, ప్రముఖ న్యాయవాది జికెవి.రాజు మాట్లాడుతూ, తనలోని లోపాలను సరిదిద్దుకొని, పరివర్తన చెంది గొప్ప సంస్కృత పండితునిగా, రచయితగా, ఋషిగా మారిన వాల్మీకి జీవిత చరిత్ర యువతరానికి స్ఫూర్తిదాయకం అన్నారు. అనంతరం అద్దంకి రాఘవాచార్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి అజయ్ కుమార్, స్థానిక పెద్దలు, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

nnedaily@gmail.com RNI No. APTEL / 2018 / 75411

# నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

NATIONAL NEWS EXPRESS TELUGU DAILY

## రామాయణాన్ని రచించిన వాల్మీకి మహోన్నతుడు



**మల్కాపురం,ఎన్ఎన్ఇ న్యూస్:**రామాయణాన్ని రచించిన వాల్మీకి మహోన్నతుడని, మహర్షి అని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు శ్రీ అద్దంకి రామవాచార్యులు అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని మల్కాపురం శాఖ గ్రంథాలయంలో ఆదివారం నిర్వహించిన వాల్మీకి జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- వాల్మీకిని ఆదికవి అని, మహర్షి అని పిలుస్తారని, ఆయన 24 వేల శ్లోకాలతో కూడిన రామాయణాన్ని సంస్కృతంలో రచించారని అన్నారు. రామాయణం లేని భారత సంస్కృతిని ఊహించలేమని, అటువంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి ధన్యుడని అన్నారు. సమావేశానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి, ప్రముఖ రచయిత శ్రీ కె. సత్తిరాజు, ప్రముఖ న్యాయవాది శ్రీ జి.కె.వి. రాజు మాట్లాడుతూ- తనలోని లోపాలను సరిదిద్దుకొని, పరివర్తన చెంది గొప్ప సంస్కృత పండితుడిగా, రచయితగా, ఋషిగా మారిన వాల్మీకి జీవిత చరిత్ర యువతరానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయ అధికారి శ్రీ అజయ్ కుమార్ మాట్లాడుతూ- ఈరోజు వాల్మీకి జయంతి చేయడం వల్ల రామాయణం గురించి, వాల్మీకి గొప్పతనం గురించి తెలిసిందని, ఇది ఎంతో గొప్ప కార్యక్రమం అని, దీనిని నిర్వహించడం తన అదృష్టమని అన్నారు. సమావేశంలో స్థానిక పెద్దలు గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అంతా శ్రీ అద్దంకి రాఘవాచార్యులను ఘనంగా సత్కరించారు.



ABN
ఆంధ్రజ్యోతి

# మహోన్నతుడు వాల్మీకి మహర్షి



మల్కాపురంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



గోపాలపట్నం శాఖా గ్రంథాలయంలో వాల్మీకి మహర్షికి నివాళి

**మల్కాపురం, అక్టోబరు 9:** రామాయణాన్ని రచించిన వాల్మీకి మహోన్నతుడైన మహర్షి అని ఆధ్యాత్మిక ఉపన్యాసకులు అద్దంకి రాఘవాచార్యులు అన్నారు. మల్కాపురం శాఖా గ్రంథాలయంలో ఆదివారం వాల్మీకి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆది కవి వాల్మీకి 24వేల శ్లోకాలతో రామాయణాన్ని సంస్కృతంలో రచించారన్నారు. రామాయణం లేని భారత సంస్కృతిని ఊహించలేమన్నారు. సమావేశానికి గౌరవ అతిథిగా ఈపీఎస్ భాగ్యలక్ష్మి, సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి వై.అనసూయదేవి, కె.సత్తిరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాఘవాచారిని సన్మానించారు.

**గోపాలపట్నం:** స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని ఆదివారం నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఎవీవీ నరసింహం, పాఠకులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**పెందుర్తి:** స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదివారం వాల్మీకి మహర్షి జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయాధికారి సూర్యకళ, సత్యం మాస్టార్, కర్రి సత్యనారాయణ పాల్గొన్నారు.

Date: 10/10/2022, Edition: Visakhapatnam District, Page: 7
Source : https://epaper.andhrajyothy.com

7:13 am

# మహోన్నతుడు వాల్మీకి మహర్షి



**అద్దంకి రాఘవాచార్యులను సత్కరిస్తున్న నిర్వాహకులు**



**వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పాఠకులు**

మల్కాపురం: రామాయణాన్ని రచించిన వాల్మీకి మహోన్నత మహర్షి అని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు అద్దంకి రాఘవాచార్యులు అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా మల్కాపురం శాఖ గ్రంథాలయం వద్ద ఆదివారం ప్రముఖులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన్ను స్మరించుకున్నారు. అతిథిగా పాల్గొన్న రాఘవాచార్యులు మాట్లాడుతూ వాల్మీకిని ఆది కవి అని, మహర్షి అని పలువురు పిలుస్తారన్నారు. ఆయన 24 వేల శ్లోకాలతో కూడిన రామాయణాన్ని సంస్కృతంలో రచించారని చెప్పారు.రామాయణం లేని భారత సంస్కృతిని ఊహించలేమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, అనసూయాదేవి,ప్రముఖ రచయిత సత్తిరాజు, గ్రంథాలయాధికారి అజయ్‌కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అద్దంకి రాఘవాచార్యులను ఘనంగా సత్కరించారు.

**గోపాలపట్నం:** రామాయణ గ్రంథ రచయిత వాల్మీకి జయంతిని గోపాలపట్నం పౌర గ్రంథాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయాధికారి నరసింహం వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సాక్షి Mon, 10 October 2022
https://epaper.sakshi.com/c/70454796

7:13 am

www.visalaandhra.com

స్థాపితం : 1952

# విశాలాంధ్ర

VISALAANDHRA Regd No.VJ/042/2021-23

అక్షరాక్షరం అభ్యుదయం

# రామాయణాన్ని రచించిన వాల్మీకి మహోన్నతుడు



విశాలాంధ్ర - మల్కాపురం : రామాయణాన్ని రచించిన వాల్మీకి మహోన్నతుడని, మహర్షి అని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు శ్రీ అద్దంకి రాఘవాచార్యులు అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని మల్కాపురం శాఖ గ్రంథాలయంలో ఆదివారం నిర్వహించిన వాల్మీకి జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- వాల్మీకిని ఆదికవి అని, మహర్షి అని పిలుస్తారని, ఆయన 24 వేల శ్లోకాలతో కూడిన రామాయణాన్ని సంస్కృతంలో రచించారని అన్నారు. రామాయణం లేని భారత సంస్కృతిని ఊహించలేమని, అటువంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి ధన్యుడని అన్నారు. సమావేశానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సెయింట్ అన్స్ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి, ప్రముఖ రచయిత శ్రీ కె. సత్తిరాజు, ప్రముఖ న్యాయవాది శ్రీ జి.కె.వి. రాజు మాట్లా డుతూ- తనలోని లోపాలను సరిదిద్దుకొని, పరివర్తన చెంది గొప్ప సంస్కృత పండితుడిగా, రచయితగా, ఋషిగా మారిన వాల్మీకి జీవిత చరిత్ర యువతరానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయ అధికారి శ్రీ అజయ్ కుమార్ మాట్లాడుతూ - ఈరోజు వాల్మీకి జయంతి చేయడం వల్ల రామాయణం గురించి, వాల్మీకి గొప్పతనం గురించి తెలిసిందని, ఇది ఎంతో గొప్ప కార్యక్రమం అని, దీనిని నిర్వహించడం తన అదృష్టమని అన్నారు. సమావేశంలో స్థానిక పెద్దలు గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అంతా శ్రీ అద్దంకి రాఘవాచార్యులను ఘనంగా సత్కరించారు.

**పెందుర్తి :** స్థానిక శాఖాగ్రంథాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వ హించారు. గ్రంథాలయ అధికారిని బి సూర్యకళ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు నత్యం, హైస్కూల్



ఉపాధ్యాయుదు కర్రి సత్యనారాయణలు మాట్లా డుతూ భారతీయులకు ఆరాధ్య గ్రంథమైన రామాయణాన్ని సంస్కృతంలో రచించిన వాల్మీకి మహర్షి కారణజన్ముడని కొనియాడారు. రామాయణ ఇతిహాసంలో పితృవాక్కు పరిపాలకుడిగా, అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా రామున్ని సమాజానికి స్ఫూర్తివంతుడిగా నిలిపారని వెల్ల డించారు. సమాజానికి దిక్సూచిగా పనిచేయగలిగే రామాయణ మహా గ్రంథాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని అనేక మంచి విషయాలు నేర్చు కోవడానికి ఎంతో దోహదపడుతుందని, మానవ సమాజానికి ఎంతో ఉపయోగకరమైన ఈ గ్రంథాన్ని వాల్మీకి మహర్షి మనకు అందించడం భారతీయుల సుకృతమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చదువరులు విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో 'వాల్మీకి' జయంతి

Date : 10/10/2022
EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM )
PageNo : 07

## 11th & 12th oct 2022:

NSS Pos & volunteers actively participated in the Visit of College Assessment committee to st. Ann's junior college on 11th and 12th October 2022.















**15th oct 2022:**

NSS Pos & volunteers actively participated in Visakha Garjana conducted by JAC of North Andhra at visakhapatnam city on 15th October 2022 regarding declaring Visakhapatnam as Executive Capital.










# మొక్కవోని దీక్ష.. సడలని సంకల్పం

- గర్జనకు భారీగా తరలివెళ్లిన జనం
- హోరెత్తిన విశాఖ రాజధాని నినాదం



గర్జన కార్యక్రమానికి మేము సైతం అన్న విద్యార్థినులు



గర్జనకు మద్దతు పలుకుతున్న ముస్లింలు



బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో బయలుదేరిన నాయకులు



వర్షంలో తడుస్తూ గర్జనకు వెళ్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతంలో జనం విశాఖ గర్జన వైపు అడుగేశారు. అమరావతి వద్దు మూడు రాజధానులే ముద్దు అంటూ వారంతా నినాదాలు చేశారు. జోరు వానను సైతం లెక్క చేయక దృఢ సంకల్పంతో ముందుకు సాగారు. అందులో మహిళలు, విద్యార్థినులున్నారు. వర్షానికి తడుస్తూ జై విశాఖ అంటూ యాత్ర సాగించారు. వీరి సంకల్ప బలం విమర్శకులను సైతం ఆశ్చర్యానికి గురి చేసింది. విశాఖ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ నేతృత్వంలో జీవీఎంసీ 58, 59, 60, 61 వార్డుల నుంచి కార్పొరేటర్లు గులిగిందల లావణ్య, పుర్రె పూర్ణశ్రీయాదవ్, పి.వి. సురేష్, కొణతాల సుధ ఆధ్వర్యంలో ఆయా వార్డుల నుంచి భారీగా జనంతో గర్జనకు వెళ్లారు. ఉదయం 7 గంటలకే మహిళలు, వృద్ధులు, యువత రోడ్లపైకి వచ్చి గర్జన యాత్రకు తరలి వెళ్లటంతో వీరికి మూడు రాజధానుల పట్ల ఉన్న అభిమానం ఏమిటో స్పష్టమైంది.

**విశాఖ గర్జనకు దండుగా..**

గోపాలపట్నం: వర్షానికి వెరవకుండా విశాఖ గర్జనకు పలు వార్డుల నుంచి స్థానికులు, అభిమానులు, మద్దతుదారులు దండుగా బయలుదేరారు. ఇక్కడి 91, 92 వార్డుల నుంచి బెహరా భాస్కరరావు, గుడిశెట్టి శ్రీనివాసరావు, అప్పలస్వామి ఆధ్వర్యంలో బస్సులు, ఆటోల్లో ప్రజలు స్వచ్ఛందంగా బయలుదేరారు. 89వ వార్డు అధ్యక్షుడు దొడ్డి కిరణ్, స్థానిక నాయకులు ఆళ్ల పైడిరాజు, మళ్ల శ్రీనివాసరావు, అయితంశెట్టి గోపి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. 90వ వార్డు నాయకులు చుక్క ప్రసాదరెడ్డి, నమ్మి వెంకట కృష్ణమూర్తి యాదవ్, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కూడా గర్జనకు వెళ్లారు. 52వ వార్డు నుంచి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో కార్లు, ఆటోల్లో అధిక సంఖ్యలో ప్రజలు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జియ్యాని మారుతి, రామకృష్ణ, విజయ్, వెదుళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**తరలిన కార్యకర్తలు**

సింధియా: మూడు రాజధానులకు మద్దతుగా నాన్ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన విశాఖ గర్జనకు పారిశ్రామిక ప్రాంతం నుంచి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీ నుంచి వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వార్డు కార్యకర్తలు, ముఖ్య నాయకులు, మహిళలు భారీగా ఎత్తున తరలివెళ్లారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా విశాఖ రాజధానిగా సాధించి తీరుతామని ప్రతిపక్ష నాయకులు ఎన్ని కుట్రలు చేసినా విశాఖ రాజధానిగా సాధించి తీరుతామని 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు అన్నారు.



52వ వార్డు నుంచి దండుగా...



రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన కార్పొరేటర్ గులిగిందల లావణ్య, మహిళా నేతలు





విశాఖ గర్జనకు తరలివెళ్తున్న 40వ వార్డు కార్యకర్తలతో కార్పొరేటర్ నాగేశ్వరరావు



విశాఖ గర్జనకు తరలివెళ్తున్న 62వ కార్పొరేటర్ లక్ష్మణరావు



89వ వార్డు నుంచి బయలుదేరిన జనం



విశాఖ
ఆదివారం । 16 । అక్టోబర్ । 2022 । విశాఖపట్నం
9



గర్జన కార్యక్రమానికి మేము సైతం అన్న విద్యార్థినులు

## 19th & 20th oct 2022:

NSS Pos & volunteers actively participated in **Clean India Campaign 2.0** conducted by NSS Units of st Ann's College for women on 19th & 20th October 2022 at st. Ann's College premises. Nearly 175 Kgs of garbage was collected by the volunteers. Plastic waste is less because st Ann's College campus is being declared as a Plastic free zone. The programme was conducted under the supervision of NSS Programme officers Bhagya Lakshmi Eps , Anasuya Devi , Anjali Devi , Sandhya Rani and Nadiya. Dr. Sister Prema Kumari, principal of st Ann's Degree college and Sister Janice, principal of st Ann's junior college and local leaders appreciated the volunteers.











FOR WOMEN
BIRD'S CAGE


RAMCO






GPS Map Camera
Visakhapatnam, Andhra Pradesh, India
60-27-135, Industrial Colony, Malkapuram,
Visakhapatnam, Andhra Pradesh 530011, India
Lat 17.684944°
Long 83.240349°
Google


GPS Map Camera
Visakhapatnam, Andhra Pradesh, India
60-27-135, Industrial Colony, Malkapuram,
Visakhapatnam, Andhra Pradesh 530011, India
Lat 17.684939°
Long 83.240357°
Google





## CERTIFICATE

Date : 19/10/2022

Ward : 61st ward

This is to certify that the NSS Units I, II &III of St. Ann's Degree college for women and Units I & II of St. Ann's junior college for girls have organised Massive "CLEAN INDIA CAMPAIGN 2.0" at St. Ann's college premises with 400 volunteers and collected 175 kgs of Garbage including 22 kgs of plastic and handed over to the GVMC Sanitary staff on 19/10/2022.

This programme was done under the supervision of E.P.S.BHAGYA LAKSHMI, DPO, NSS, Visakhapatnam District and Y. ANASUYA DEVI, V. ANJALI DEVI, A. SANDHYA RANI and N.NADIYA – Programme officers of NSS of St. Ann's college Degree & Junior colleges.

I Appreciate the efforts of the programme officers and volunteers in this regard

With best wishes

1086340

61 ward
Industrial Colony-1











# విజయవంతమైన క్లీన్ ఇండియా క్యాంపైయిన్ 2.0

## స్వచ్ఛతలో సెయింట్ ఆన్స్ విద్యార్థినులు..

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన క్లీన్ ఇండియా క్యాంపైయిన్ 2.0 ను మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం విద్యార్థినులు విజయవంతం చేశారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన క్లీన్ ఇండియా కార్యక్రమంలో వారు పాల్గొని చెత్తను, వ్యర్థ పదార్థాలను, ప్లాస్టిక్ ను సేకరించి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. దాదాపుగా 175 కేజీల చెత్తను విద్యార్థినులు సేకరించారు.ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను ప్రత్యేకంగా సేకరించి జీవీఎంసీ  సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి, ఇతర ప్రోగ్రాం అధికారులు వై అనసూయదేవి, వి అంజలీదేవి, ఎ సంధ్యారాణి, ఎన్ నదియ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వీరందరిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ కుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్ అభినందించారు. కార్యక్రమంలో సుమారు 400 మంది వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం స్థానిక పెద్దలు వ్యర్థ పదార్థాల పరిమాణాన్ని అంచనా వేసి, ప్రశంసా పత్రాన్ని కళాశాలకు అందజేశారు.





## 26th oct 2022:

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, acted as the special invitee in Coromandel Fertilizers employees Union Social Responsibility programme conducted by CFEU , visakhapatnam on 26th October 2022wheelchairs , other instruments and groceries were distributed to the Divyanganas ( Specially abled persons).







TUSR
Coromandel
FUTURE POSITIVE


CFEU
TRADE UNION SOCIAL RESPONSIBILITY
Coromandel Fertilisers Employees Union
Visakhapatnam
TUSR


CFEU
TRADE UNION SOCIAL RESPONSIBILITY
Coromandel Fertilisers Employees Union
Visakhapatnam
TUSR

## 30th oct 2022:

World Savings day celebrated at Malkapuram ( Prakash Nagar ) Public Library on 30th October 2022. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, Sri B. satyanandam garu, Sri Satti Raju garu and graced the occasion as Guests of honour . Sri Ajey Kumar, Librarian presided over the meeting. Local youth and Readers participated in the programme. They discussed about Role of Women Savings groups in achieving Women Empowerment.









SUMMER
CAMP
వేసవి విజ్ఞాన శిబిరము
We Love Reading
చదవటం మాకిష్టం


CAMP
వేసవి విజ్ఞాన శిబిరము



# పొదుపుతోనే సాధికారత: బి సత్యానందం..



డబ్బును పొదుపు చేయడం ద్వారా అప్పుల బెడద తగ్గుతుందని, చేతివృత్తులు సుసంపన్నం అవుతాయని, సంపద సృష్టి జరుగుతుందని ప్రముఖ కార్మిక నాయకులు బి సత్యానందం అన్నారు. స్థానిక మల్కాపురం, ప్రకాష్ నగర్ లోగల శాఖ గ్రంథాలయంలో ఆదివారం ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ... మహిళ పొదుపు సంఘాలు మహిళా సాధికారత సాధనలో ముందున్నాయని ప్రశంసించారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... మహిళల్లో ఆత్మవిశ్వాసానికి, నాయకత్వానికి, ఆత్మగౌరవానికి, నిర్ణయీకరణ శక్తికి పొదుపు సంఘాలు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. ఇవి మహిళలను ఆర్థికంగా స్వతంత్రులను చేస్తున్నాయని అన్నారు. సమావేశంలో ప్రముఖ కవి కె సత్తిరాజు, గ్రంథాలయ అధికారి వి అజయ్ కుమార్, స్థానిక యువకులు ఎల్ సంతోష్ కుమార్, జె గాంధీ, కె బాలకృష్ణ, జి మధు, బి పవన్ తదితరులు మాట్లాడారు. అనంతరం పొదుపు సంఘాల ఉద్యమానికి మహమ్మద్ యూనస్ చేసిన సేవలపై, మహిళా సాధికారతపై, సాధికారత సాధనలో పొదుపు సంఘాల పాత్ర పై చర్చ జరిగింది. చర్చలో పాల్గొన్న వారిని అజయ్ కుమార్ సత్కరించారు.

# పొదుపుతో సాధికారత



సమావేశంలో మాట్లాడుతున్న సత్యాంజనేయ

ప్రజాశక్తి -ములగాడ: డబ్బును పొదుపు చేయడం ద్వారా సంపద సృష్టి జరుగుతుందని, అప్పుల బెడద తగ్గుతుందని, చేతివృత్తులు సుసంపన్నం అవుతాయని, ప్రముఖ కార్మిక నాయకులు బి.సత్యానందం తెలిపారు. మల్కాపురంలోని ప్రకాష్‌నగర్ శాఖ గ్రంథాలయంలో ఆదివారం ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పొదుపు సంఘాలు మహిళా సాధికారత సాధనలో ముందున్నాయని ప్రశంసించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, మహిళల్లో ఆత్మవిశ్వాసానికి, నాయకత్వానికి, ఆత్మగౌరవానికి, నిర్ణయీకరణ శక్తికి పొదుపు సంఘాలు ఎంతగానో దోహదపడుతున్నాయనన్నారు. ఇవి మహిళలను ఆర్థికంగా స్వతంత్రులను చేస్తున్నాయని తెలిపారు. సమావేశంలో ప్రముఖ కవి కె.సత్తిరాజు, గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్, స్థానిక యువకులు ఎల్.సంతోష్‌కుమార్, జె.గాంధీ, కె.బాలకృష్ణ, జి.మధు, బి.పవన్ తదితరులు మాట్లాడారు. అనంతరం పొదుపు సంఘాల ఉద్యమానికి మహమ్మద్ యూనస్ చేసిన సేవలపై, మహిళా సాధికారతపై, సాధికారత సాధనలో పొదుపు సంఘాల పాత్రపై చర్చ జరిగింది. చర్చలో పాల్గొన్న వారిని అజయ్‌కుమార్ సత్కరించారు.

**విశాలాంధ్ర**

## పొదుపు సంఘాలు మహిళా సాధికారతకు దోహదం

**విశాలాంధ్ర - మల్కాపురం :** డబ్బును పొదుపు చేయడం ద్వారా అప్పుల బెడద తగ్గుతుందని, చేతివృత్తులు సుసంపన్నం అవుతాయని, సంపద సృష్టి జరుగుతుందని ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ బి. సత్యానందం అన్నారు. స్థానిక మల్కాపురంలోని ప్రకాష్ నగర్‌లో గల శాఖ గ్రంథాలయంలో ఆదివారం ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ– మహిళ పొదుపు సంఘాలు మహిళా సాధికారత సాధనలో ముందున్నాయని ప్రశంసించారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ– మహిళల్లో ఆత్మవిశ్వాసానికి, నాయకత్వానికి, ఆత్మగౌరవానికి, నిర్ణయీకరణ శక్తికి పొదుపు సంఘాలు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. ఇవి మహిళలను ఆర్థికంగా స్వతంత్రులను చేస్తున్నాయని అన్నారు. సమావేశంలో ప్రముఖ కవి శ్రీ కె. సత్తిరాజు గ్రంథాలయ అధికారి శ్రీ వి. అజయ్ కుమార్, స్థానిక యువకులు శ్రీ ఎల్. సంతోష్ కుమార్, జె.గాంధీ, కె. బాలకృష్ణ, జి .మధు, బి. పవన్ తదితరులు మాట్లాడారు. అనంతరం పొదుపు సంఘాల ఉద్యమానికి మహమ్మద్ యూనస్ చేసిన సేవలపై, మహిళా సాధికారతపై, సాధికారత సాధనలో పొదుపు సంఘాల పాత్ర పై చర్చ జరిగింది. చర్చలో పాల్గొన్న వారిని శ్రీ అజయ్ కుమార్ సత్కరించారు.

**ABN ఆంధ్రజ్యోతి**

## పొదుపు ఎంతో ముఖ్యం

**మల్కాపురం, అక్టోబరు 30:** నగదును పొదుపు చేయడం ద్వారా భవిష్యత్తులో అప్పులు చేసే అవకాశం వుండదని ప్రముఖ కార్మిక నాయకుడు బి.సత్యానందం అన్నారు. ప్రకాశనగర్‌లో ఆదివారం ప్రపంచ పొదుపు దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళల్లో ఆత్మవిశ్వాసానికి, నాయకత్వానికి, ఆత్మ గౌరవానికి పొదుపు సంఘాలు ఎంతో దోహదపడతాయన్నారు.

Date: 31/10/2022, Edition: Visakhapatnam District, Page: 9

Source : https://epaper.andhrajyothy.com

## 31st oct 2022:

National unity day celebration conducted by NSS Units of st Ann's College for women on 31st October 2022. A Rally was conducted from st. Ann's College to Malkapuram public Library. The meeting was held at public Library. E.P.S.Bhagya Lakshmi, Y. Anasuya Devi & V. Anjali Devi participated in the meeting along with NSS volunteers at Library. Sri Ajey Kumar, Librarian presided over the meeting. All members spoke on Sardar Vallabh Bai Patel. The Volunteers performed a Skit on Communal Harmony. An Elocution competition was also conducted on this occasion to volunteers. prizes were distributed to the winners.




ST. ANN'S COLLEGE FOR WOMEN
Affiliated to Andhra University
ST. ANN'S COLLEGE FOR WOMEN
ST. ANN'S COLLEGE FOR WOMEN


సంస్థ, విశాఖపట్నం.
SUMMER
CAMP
వేసవి విజ్ఞాన శిబిరము


SUMMER
CAMP
వేసవి విజ్ఞాన శిబిరము


చదవడం మాకిష్టం
SUMMER


SUMMER
CAMP











# సర్దార్ పటేల్ యువతకు ఆదర్శం:

## --సుంకర చలపతి రావు...

సర్దార్ వల్లభాయ్ పటేల్ 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి అఖండ భారతావనిని సృష్టించిన ఉక్కుమనిషి అని, ఆయన యువతకు స్ఫూర్తి ప్రదాత అని ప్రముఖ చిత్రకారులు, పాత్రికేయులు సుంకర చలపతి రావు అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో జరిగిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ...



స్వాతంత్ర్యం అనంతరం మొదటి ఉప ప్రధానిగా మరియు హోం మంత్రిగా ఎనలేని సేవలు భారతదేశానికి చేశారని, అంతేగాక రాజ్యాంగ సభలోని ప్రాథమిక హక్కుల సబ్ కమిటీకి అధ్యక్షుడిగా భారత ప్రజల ప్రాథమిక హక్కులను వివరించారని తెలియజేశారు. సమావేశంలో ప్రముఖ సామాజిక కార్యకర్త తుంపాల శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ... ప్రకృతి వనరులు ప్రజలందరికీ అందేలా చూడాలని, దేశాన్ని ఐక్యపరిచినప్పుడు ఆ ప్రజల రక్షణకు, ఉపాధికి కూడా తగిన బాట వెయ్యాలని అన్నారు. దేశాన్ని ఐక్యపరచడంలో సర్దార్ పటేల్ ఎంతో దూరదృష్టి ప్రదర్శించారని అన్నారు. సమావేశంలో ప్రముఖ న్యాయవాది జి కెవి రాజు, కె సత్తిరాజు, ప్రముఖ కార్మిక నాయకులు బి సత్యానందం వల్లభాయ్ పటేల్ పై ప్రసంగించారు. అనంతరం జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ...పటేల్ నాయకత్వం పటిష్టమైనదని, కార్యశీలతకు ఆయన ఉదాహరణ అని అన్నారు. సమావేశానికి గ్రంథాలయాధికారి అజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, సమావేశంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు వై అనసూయదేవి, వి అంజలీదేవి పటేల్ సేవలను ప్రస్తుతించారు. అనంతరం జాతీయ సేవా పథకం వాలంటీర్లకు ఉపన్యాస పోటీలను నిర్వహించి, బహుమతులను అందజేశారు. అంతకుముందు సెయింట్ ఆన్స్ కళాశాల నుండి ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయం వరకు వాలంటీర్లు ఐక్యత ర్యాలీని నిర్వహించారు.అనంతరం అంతా ఐక్యత ప్రతిజ్ఞను చేశారు, ఈ ప్రతిజ్ఞను ప్రముఖ న్యాయవాది జీకేవీ రాజు అందరి చేత చేయించారు.

సాక్షి

# పటేల్ యువతకు ఆదర్శం




**ఐక్యత ర్యాలీలో పాల్గొన్న సెయింట్ ఆన్స్ విద్యార్థులు**

**మల్కాపురం:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి అఖండ భారతావనిని సృష్టించిన ఉక్కు మనిషి రచయిత సుంకర చలపతిరావు,జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళ కళాశాల ఆవరణలో, మల్కాపురం శాఖ గ్రంథాయలం వద్ద సోమవారం నిర్వహించారు. సర్దార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థులు కళాశాల నుంచి ప్రకాష్‌నగర్ వరకు ఐక్యత ర్యాలీ నిర్వహించారు. అలాగే 59వ వార్డు శాంతిగిరికాలనీ వద్ద బీజేపీ నాయకులు శ్రీను,విజయబాబు సర్దార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**గోపాలపట్నం:** జాతీయ సమైక్యతను చాటి చెప్పిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి గోపాలపట్నం శాఖా గ్రంథాలయ అధికారి ఎన్వీ పరసింహం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు. దేశ సమగ్రతకు చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు సంతోష్, రమణ బాబు, గిరి, శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



**శాంతిగిరికాలనీ వద్ద జరిగిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు**



**గోపాలపట్నం గ్రంథాలయంలో..**

Date: 01/11/2022, Edition: Visakhapatnam(Visakhapatnam West), Page: 9
Source : https://epaper.sakshi.com/

ABN ఆంధ్రజ్యోతి

# దేశ ఐక్యతను చాటి చెబుదాం




మల్కాపురంలో పటేల్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న చలపతిరావు




గోపాలపట్నంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

**మల్కాపురం, అక్టోబరు 31:** మల్కాపురం శాఖా గ్రంథాలయంలో సోమవారం ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. అనంత రం ముఖ్య అతిథి, ప్రముఖ చిత్రకారుడు సుంకరి చల పతిరావు మాట్లాడుతూ పటేల్ జయంతి సందర్భంగా ఐక్యతా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. దేశంలోని 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, అఖండ భారతావనిని ఒక్కటి చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇపీఎస్ భాగ్యలక్ష్మి, న్యాయవాది జీకేవీ రాజు, రచయిత సత్తిరాజు, కార్మిక నాయకులు బి. సత్యానందం పాల్గొ న్నారు. అలాగే గాజువాక ఆర్టీసీ డిపో వద్ద కూడా సర్దార్ వల్లాబాయి పటేల్ జయంతి వేడుకలు జరి గాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు పోలిమేర శ్రీనివాసరావు, విజయబాబు, సురేష్, శివ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిజ్ఞ

**పెందుర్తి :** పాలపెందుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయులు పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం విద్యార్థులు ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్ఎస్ఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు. పెందుర్తి శాఖా గ్రంథాల యంలో గ్రంథాలయాధికారి సూర్యకళ ఆధ్వర్యంలోనూ ఐక్యతా దినోత్సవం వేడుకలు జరిగాయి.

## గోపాలపట్నంలో ర్యాలీ

**గోపాలపట్నం:** గోపాలపట్నంలోనూ ఐక్యతా దినో త్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక బాలాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. అలాగే స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి నర సింహం ఆధ్వర్యంలో పలువురు వల్లభాయ్‌పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు.

Date: 01/11/2022, Edition: Visakhapatnam District, Page: 10
Source : https://epaper.andhrajyothy.com